పత్రికాప్రకటన కాకినాడ, 6.9.2018

జిల్లాలో కేంద్ర ఎన్‌హెచ్‌యం-సిఆర్‌యం టీమ్ పర్యటన - కలెక్టర్‌తో భేటీ

జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యాలు, పథకాలు జిల్లాలో పటిష్టంగా అమలు జరుగుతున్నాయని జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కామన్ రివ్యూ మిషన్ బృందం హర్షం వ్యక్తం చేసింది.

జాతీయ గ్రామీణ, పట్టన ఆరోగ్య మిషన్ల ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన వ్యూహాలు, పథకాలు వివిధ రాష్ట్రాలలో అమలౌతున్న తీరును కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రతి సంవత్సరం కామన్ రివ్యూ మిషన్ (సిఆర్‌ఎం) టీముల పరిశీలన ద్వారా వార్షిక సమీక్ష నిర్వహిస్తోంది. రాష్ట్రాల్లోను, జిల్లాల్లోను విజయవంతమైన పథకాలను దేశ మంతటికి ప్రమాణీకరించేందుకు, ఆశించిన ఫలాలు ఇవ్వని పథకాలను పునర్ సమీక్షించి లోపాలను చక్కదిద్దడానికి ఈ సిఆర్‌ఎం బృందాలతో ఎంపిక చేసిన జిల్లాల్లో పరిశీలనా పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం, తూర్పు గోదావరి జిల్లాల్లో 12వ వార్షిక సిఆర్‌యం టీములు ఈ నెల 6 నుండి 12వ తేదీ వరకూ పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖ అధికారి రుద్ర ప్రధాన్ నేతృత్వంలో డా. రాజేష్‌కుమార్, డా.శాంతా ఆచంట, రజనీష్ రంజన్ ప్రసాద్ సభ్యులుగా కూడిన బృందం జిల్లాలో పర్యటిస్తోంది. ఈ బృందం గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో విజయవంతంగా అమలౌతున్న ఆరోగ్య కార్యక్రమాలు వారికి వివరించారు. జిల్లా భౌగోళిక వైశాల్యం, జనాభా విస్తృతి, నైసర్గిక వైవిధ్యాలను వివరించి, అందుకు అనుగుణంగా జిల్లాలో చేపట్టిన ఆరోగ్య వ్యూహాలను తెలియజేశారు. ముఖ్యంగా కొండలు, అడవులు, గిరిజన జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంత మండలాల్లో ఆరోగ్య పరంగా ఎదురౌతున్న సవాళ్లు, వాటిని సమర్థవంతగా ఎదుర్కొనేందుకు చేపట్టిన కార్యాచరణలను వివరించారు. ఈ మండలాల్లో రక్తహీనత నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాగాన్ని చైతన్య పరచి ముమ్మరంగా చేపట్టిన మలేరియా నియంత్రణ కార్యక్రమాల ద్వారా వ్యాధి ఉనికిని గత ఏడాది కాలంలో 70.2 శాతం మేరకు తగ్గించడంలో విజయం సాధించామన్నారు. జిల్లాలో స్త్రీ,పురుష నిష్పత్తి జాతీయ, రాష్ట్ర సగటు కంటె మిన్నగా ఉందని, మాతా శిశు మరణాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ జిల్లాలో చేపట్టామన్నారు. మాతృ మరణాల నివారణ లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా హై రిస్క్ ప్రెగ్నెన్సీ సర్వే నిర్వహించి, గర్తించిన గర్భిణులను ప్రత్యేక ఆరోగ్య సంరక్షణలో ఉంచామన్నారు. సదరు మహిళలు ప్రసవించే తేదీలతో డెలివరీ కాలెండర్ రూపొందించి, సంబంధిత ప్రాంత ఎఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, పిహెచ్‌సి వైద్య ఆధికారుల నిరంతర పర్యవేణ ఏర్పాటు చేశామని, రిఫరల్ ఆసుపత్రులలో ముందస్తు సంసిద్ధత పాటించడం జరుగుతోందన్నారు. జిల్లాలో సురక్షిత ఆసుపత్రి ప్రసవాల స్థాయి దాదాపు 98 శాతం ఉందన్నారు. ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా, జిల్లా కేంద్ర ఆసుపత్రులలో స్థానిక, సిఎస్ఆర్ నిధులతో సేవలను, వసతులను ఆధునీకరిస్తూ, ప్రతి నెల ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను క్రమం తప్పక నిర్వహిస్తున్నామన్నారు. చంద్రన్న సంచార చికిత్స, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవా, న్యూట్రిషన్ మిషన్‌లు, అంధత్వ నివారణ, మాతృత్వ వందన యోజన, పియంఎస్‌వై, జెఎస్‌వై తదితర కార్యక్రమాలు జిల్లాలో అమలౌతున్న తీరును ఆయన బృందానికి వివరించారు. అలాగే అత్యవసరమైన వైద్య సేవలను సకాలంలో ప్రజలకు అందించేందుకు జిల్లా కలెక్టర్ల అందుబాటులో కోటి రూపాయల నిధులతో ఇంప్రెస్ట్ ఫండ్ ఏర్పాటు చేసే కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని ఆయన సిఆర్‌ఎం బృందాన్ని కోరారు.

కేంద్ర సిఆర్‌ఎం బృందం జిల్లాలో విజయవంతంగా ఆమలౌతున్న కార్యక్రమాలను, వివిధ ఆరోగ్య సంరక్షణ, పాలన పరమైన అంశాలపై జిల్లా కలెక్టర్ సూచించిన అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపింది. జిల్లాలోని అర్బన్, ట్రైబల్, డెల్టా మండలాల్లో పర్యటించి మరల ఈ నెల 10 కలెక్టర్‌తో భేటీ అయి తమ పరిశీనాంశాలను తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, డిసిహెచ్‌ఎస్ రమేష్ కిషోర్, డియంహెచ్‌ఓ టిఎస్‌ఆర్ మూర్తి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ వరప్రసాద్, ప్రోగ్రామ్ అధికారి డా.కేశవప్రసాద్ పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)